# అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం


రామకృష్ణనగర్‌లో పార్టీలో చేరిన వారికి కండువా కప్పి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి కాలేరు వెంకటేశ్

- ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్
- ప్రభుత్వ పథకాలకు ప్రజలు ఫిదా
- ఇంటింటికీ బీఆర్ఎస్ శ్రేణులు
- అడుగడుగునా మద్దతు తెలుపుతున్న జనం
- బస్తీలన్నీ గులాబీమయం
- ఆత్మీయ సమ్మేళనాలతో మమేకం
- కారు గుర్తుకే ఓటేస్తామంటూ నినాదాలు

అంబర్‌పేట , నవంబర్ 6 : అంబర్‌పేట నియోజకవర్గంలో ప్రచారంలో కారు దూసుకుపోతున్నది. బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ నాయకులు, కార్యకర్తలతో కలిసి బస్తీలు, కాలనీల్లో తిరుగుతూ ప్రతి గడపకూ ఎన్నికల మ్యానిఫెస్టోను చేరుస్తున్నారు. ఆత్మీయ సమ్మేళనాలతో అన్ని వర్గాలతో మమేకమవుతూ ప్రజలకు రాష్ట్ర సర్కారు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలపై వివరిస్తున్నారు. కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్నారు. ఈ సందర్భంగా సకల జనులు కారు గుర్తుకే ఓటేస్తామని నినదిస్తున్నారు. ఇందులో భాగంగా అభ్యర్థి, ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ బాగ్‌అంబర్‌పేట డివిజన్‌లోని రామకృష్ణనగర్, మల్లికార్జుననగర్‌లో డివిజన్ కార్పొరేటర్ బి. పద్మావెంకటరెడ్డి, డివిజన్ పార్టీ అధ్యక్షుడు సీహెచ్ చంద్రమోహన్, మైనార్టీ నాయకుడు అఫ్రోజ్‌పటేల్, పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రామకృష్ణనగర్‌లో ప్రజలు కాలేరు వెంకటేశ్‌కు రెడ్‌కార్పెట్ వేసి ఇండ్ల పై నుంచి పూలవర్షం కురిపించారు. కారు గుర్తుకు ఓటు వేస్తామని చెప్పారు. పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**బీఆర్ఎస్‌లో తిలక్‌నగర్ మహిళలు చేరిక..**

నల్లకుంట డివిజన్ తిలక్‌నగర్‌లో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు గాలపల్లి శంకర్ నేతృత్వంలో 300 మంది బస్తీ ప్రజలు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వారితో ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. బస్తీ ప్రజలంతా కాలేరు క మద్దతు తెలిపారు. కారు గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తామని చెప్పారు.

**బీఆర్ఎస్‌లో చేరిన అంబర్‌పేట డివిజన్ బీఆర్ఎస్ మహిళా మోర్చా నాయకురాలు జ్యోతి...**


అంబర్‌పేట డివిజన్ బీజేపీ పార్టీ మహిళా మోర్చా డివిజన్ అధ్యక్షురాలు జి.జ్యోతి సోమవారం బీఆర్ఎస్‌లో చేరారు. ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ ఆమెకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నియోజక వర్గంలో ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూపి పార్టీలో చేరుతున్నానని జ్యోతి చెప్పారు. కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్‌గౌడ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎ. సతీశ్, మల్లేశ్‌యాదవ్, పి.బ్రహ్మచారి, సంతోష్‌చారి పాల్గొన్నారు.

**బీఆర్ఎస్‌లో చేరిన గంభీరావుపేట గంగపుత్ర సంఘం నాయకులు..**

అంబర్‌పేట డివిజన్ గంభీరావుపేట గంగపుత్ర సంఘం నాయకులు పలువురు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో సంఘం ప్రతినిధులు మంగపల్లి యాదయ్య, ఎ.ఎల్లేశ్, డి.బాలయ్య, పి.రామస్వామి, ఎ.రామకృష్ణ, సత్యనారాయణ, పి.రాజశేఖర్, డి.రాజేశ్, పేరట్ల వెంకటేశ్‌లతో కలిసి 50 మంది పార్టీలో చేరారు.


బీఆర్ఎస్‌లో చేరిన తిలక్‌నగర్ మహిళలకు గులాబీ కండువా కప్పి ఆహ్వానిస్తున్న కాలేరు వెంకటేశ్


బీఆర్ఎస్‌లో చేరిన గంభీరావుపేట గంగపుత్ర సంఘం ప్రతినిధులతో ఎమ్మెల్యే అభ్యర్థి కాలేరు


బీఆర్ఎస్‌లో చేరిన జ్యోతికి గులాబీ కండువా కప్పి ఆహ్వానిస్తున్న కాలేరు వెంకటేశ్


కాలేరు వెంకటేశ్‌పై పూలవర్షం కురిపిస్తున్న స్థానికులు


దుకాణదారుడికి ఎన్నికల మ్యానిఫెస్టోను అందజేస్తున్న కాలేరు వెంకటేశ్

## ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

కాచిగూడ, నవంబర్ 6: పేద ప్రజల కోసం కేసీఆర్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన అనేక సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కార్యకర్తలకు అంబర్‌పేట ఎమ్మెల్యే అభ్యర్థి కాలేరు వెంకటేశ్ పిలుపు నిచ్చారు. కాచిగూడ మున్నూరుకాపు సంఘంలో సోమవారం వ్యక్తిత్వ వికాసం-నాయకత్వ లక్షణాలు అనే అంశంపై అంబర్‌పేట నియోజకవర్గం బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలకు అవగాహన సదస్సును నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ హాజరై మాట్లాడుతూ.. రెండవ సారి అంబర్‌పేటలో అత్యధిక మెజారితో గులాబీ జెండా ఎగురవేయాలని నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు.15 ఏండ్లల్లో లేని అంబర్‌పేట నియోజకవర్గం అభివృద్ధి..కేవలం నాలుగున్నర ఏండ్లల్లోనే కోట్లాది రూపాలను వెచ్చించి అన్ని రంగాలను అభివృద్ధి చేసినట్లు పేర్కొన్నారు. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో నియోజకవర్గంలోని అన్ని బస్తీ, కాలనీలు తిరుగుతూ, ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ఇంటింటికి సైనికుల్లగా చేరవేయాలని పిలుపునిచ్చారు. అనంతరం వ్యక్తిత్వ వికాస నిపుణుడు గంప నాగేశ్వర్‌రావు మాట్లాడుతూ.. కార్యకర్తలు ఓటర్ల వద్దకు లక్ష్యంతో వెళ్లినప్పుడే ఈ ఎన్నికల్లో ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ విజయం సాధిస్తారని సూచించారు. ఆ దిశగా కార్యకర్తలు ప్రతి ఓటర్‌ను కలిసి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరించాలని సూచించారు. ప్రతి కార్యకర్త కనీసం వంద మంది ఓటర్లను కలిసి ప్రభుత్వ పథకాలను వివరించాలని సూచించారు. ప్రతి కార్యకర్త 25 రోజుల పాటు ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని దానిని సాధించడానికి అహర్నిశలు కష్టపడాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంబర్‌పేట ఎన్నికల ఇన్‌చార్జి గంగ్ర మోహన్‌రావు, న్యాయవాది మణికంఠ, కార్పొరేటర్లు విజయ్‌కుమార్‌గౌడ్, పద్మతో పాటు బి.వెంకట్‌రెడ్డి, దిడ్డి రాంబాబు, పూలిజాల గెల్వయ్య, టాంకామ్ రంగారెడ్డి, పాక చందర్, రవీందర్ రావు, మధుసూదన్‌రెడ్డి, అబ్దుల్‌మాలిక్, నియోజకవర్గం అధ్యక్షులు ఎర్ర భీష్మాదేవ్, మేడి ప్రసాద్, చంద్రమోహన్, సిద్దార్థ్ ముదిరాజ్‌తో పాటు అంబర్‌పేట నియోజకవర్గం బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలకు అవగాహన కల్పిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ తదితరులు

## అంబర్‌పేటలో ఒక నామినేషన్..



అంబర్‌పేటలో నాలుగో రోజూ ఒక నామినేషన్ దాఖలైంది. స్వతంత్ర అభ్యర్థిగా పొనపాటి చిన లింగన్న తన నామినేషన్‌ను రిటర్నింగ్ అధికారి అపర్ణకు అందజేశారు. దీంతో ఇప్పటి వరకు అంబర్‌పేటలో మొత్తం మూడు నామినేషన్లు వేశారు. అయితే ఈ చిన లింగన్న ఏ ఎన్నికలు వచ్చినా పోటీ చేయడం అలవాటు చేసుకున్నాడు.

– అంబర్‌పేట, నవంబర్ 6

## బీఆర్ఎస్ అభ్యర్థినే గెలిపించాలి



నిత్యం ప్రజల కోసం పాటుపడే బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించాలని బీఆర్ఎస్ నాయకుడు పట్లూరి సతీశ్ అన్నారు. సోమవారం నింబోలి అడా తదితర ప్రాంతాల్లో ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్‌కు మద్దతుగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలను ఓడించి, బీఆర్ఎస్ పార్టీని భారీ మెజారితో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

– కాచిగూడ, నవంబర్ 6

## లలిత సంగీత పోటీలకు దరఖాస్తుల ఆహ్వానం

చిక్కడపల్లి, నవంబర్ 6 : ప్రముఖ సాంస్కృతిక సంస్థ నవ్యనాటక సమితి ఆధ్వర్యంలో 25వ ఏవీ సావిత్రి స్మారక లలిత సంగీత పోటీలను ఈ నెలలో నిర్వహించనున్నట్లు సమితి అధ్యక్షుడు వేమరాజు విజయకుమార్, సమన్వయ కర్త యు.హెచ్. సత్యవాణి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలకు వయస్సు ఆధారంగా సీనియర్లు(17 నుంచి 23 సంవత్సరాలు), జూనియర్లు (13- 16), సబ్ జూనియర్లు(2-12 సంత్సరాలు) గా విభజించి నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. సినిమా పాటలకు అనుమతిలేదని అన్నారు. తెలుగు, హిందీ భాషల్లో లలిత గీతాలను పాడవలసి ఉంటుందని వివరించారు. పూర్తి చేసిన దరఖాస్తులను ఈ నెల 16 తేదీలోగా అందజేయలని తెలిపారు. వివరాలకు 95154 13349 కి సంప్రదించాలని కోరారు.

## దొంగతనం కేసులో వ్యక్తి రిమాండ్

కాచిగూడ, నవంబర్ 6: దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తిని కాచిగూడ రైల్వేపోలీసులు అరెస్ట్ చేసి, రిమాండ్‌కు తరలించారు. రైల్వే ఇన్‌స్పెక్టర్ ఎల్లప్ప తెలిపిన వివరాల ప్రకారం.. గోల్నాక ప్రాంతానికి చెందిన మహ్మద్ మౌళి కుమారుడు మహ్మద్ సద్దాం(24) కూలీ. గత నెల 29వ తేదీన మల్కాజిగిరి ప్రాంతానికి చెందిన అనుషా విశాఖపట్నం- మహబూబ్‌నగర్ స్పెషల్ రైల్లో కాచిగూడకు వస్తుండగా బ్యాగులో ఉన్న 25 గ్రాముల బంగారు ఆభరణాలను తీసుకొని సద్దాం పారిపోయాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న రైల్వే పోలీసులు సీసీ ఫూటేజీల ద్వారా సద్దాంను అదుపులోకి తీసుకున్నారు. అతని నుంచి 25 గ్రాముల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకొని సోమవారం అరెస్ట్ చేసి, రిమాండ్‌కు తరలించినట్లు రైల్వే హెడ్ కానిస్టేబుల్ బీజీ ప్రసాద్‌రావు తెలిపారు.

## రైలు ఢీకొని వృద్ధుడు మృతి

కాచిగూడ, నవంబర్ 6: పట్టాలు దాటుతుండగా రైలు డీకొని గుర్తుతెలియని వృద్ధుడు మృతి చెందిన ఘటన కాచిగూడ రైల్వే పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. రైల్వే ఇన్‌స్పెక్టర్ ఎల్లప్ప తెలిపిన వివరాల ప్రకారం.. గుర్తుతెలియని వృద్ధుడు(60)సోమవారం విద్యానగర్-జమై ఉస్మానియా రైల్వేస్టేషన్‌ల మధ్య రైలు పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొనడంతో ఆ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం ఉస్మానియా దవాఖానకు తరలించారు. మృతుని ఒంటిపై నలుపు రంగు చొక్క, బూడిద రంగు ప్యాంట్ ధరించి, ఎత్తు 5.3 ఉన్నటు తెలిపారు. మృతుని వివరాల కోసం 8712568495లో సంప్రదించాలని హెడ్‌కానిస్టేబుల్ తెలిపారు.